కాంగ్రెస్‌కు ఓటువేస్తే రాష్ట్రం అంధకారమే

- ప్రజలకు కష్టాలు తప్పవు
- బీఆర్ఎస్‌తోనే సంక్షేమం
- బోధన్ ఎమ్మెల్యే షకీల్

నవీపేట మండలం జన్నేపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షకీల్

నవీపేట, నవంబర్ 23: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రాష్ట్రంలో అంధకారం నెలకొంటుందని, కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను రద్దు చేస్తారని, ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నాళేశ్వర్, నిజాంపూర్, బినోలా, జన్నేపల్లి, మోకన్‌పల్లి, నాగేపూర్, కోస్లీ, ఫకీరాబాద్ గ్రామాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రాంకిషన్‌రావుతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని గుర్తు చేశారు. కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతు బంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్ తదితర పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కేసీఆర్ కృషి చేశారని అన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరికీ గృహలక్ష్మి పథకంతో ఇండ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు రేషన్ కార్డులో పేరున్న వారందరికీ రూ.5 లక్షల బీమా, సన్న బియ్యం, రూ.400 గ్యాస్ సిలిండర్, పింఛన్ రాని మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ. 3 వేలు అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ చెబుతున్న మోసపూరిత హామీలను నమ్మి మోసపోయి గోస పడొద్దని షకీల్ హితువు పలికారు.

అభివృద్ధిని విస్మరించిన సుదర్శన్‌రెడ్డి

రెండు సార్లు ఎమ్మెల్యే, ఐదేండ్లు మంత్రిగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించాడని ఎమ్మెల్యే షకీల్ మండిపడ్డారు. సొంత మండలమైన నవీపేటను కూడా పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

కాంగ్రెస్ ఎరచూపిన డబ్బుల కోసం స్థానిక ఎంపీటీసీ పద్మ విజయ్ ఆపార్టీలో చేరడం సిగ్గుచేటని ఎమ్మెల్యే షకీల్ అన్నారు. గతంలో కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరిన పద్మ విజయ్‌కి అన్నివిధాలా తాను సహకరించినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. డబ్బుల ఆశకు పార్టీ మారిన ఎంపీటీసీకి ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. తాను నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి కారుగుర్తుకు ఓటువేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని షకీల్ కోరారు.

నవీపేట మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే షకీల్‌కు వేలాదిగా ప్రజలు డప్పు వాయిద్యాలు డ్యాన్స్‌లతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్.రాంకిషన్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వొక్కేర్ల నర్సింగ్‌రావు, భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు వి.అవంతిరావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బీడీ దాస్, ఎంపీపీ సంగెం శ్రీనివాస్, జడ్పీటీసీ నీరడి సవితా బుచ్చన్న, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెడ్డు పోశెట్టి, దొంత ప్రవీణ్‌కుమార్, సొసైటీ చైర్మన్లు మగ్గరి హన్మాండ్లు, న్యాలకంటి అబ్బన్న, ఆయా గ్రామాల సర్పంచులు రవీందర్‌రావు, బత్తూర్ సాయిలు, పీతంబర్, విజయ, రమేశ్, క్యామాజీ సబితా సంజీవ్‌రావు, స్వరూపా మహిపాల్, నీలేశ్‌కుమార్, ఎంపీటీసీలు బేగరి జనార్దన్, శ్యామల, బట్టు రాణి లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు వొక్కేర్ల కిశోర్‌రావు, ప్రదీప్‌రావు, మైనార్టీ నాయకులు ఉమర్, అఫ్సర్, అలీమ్, అజ్జూ, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

షకీల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

నీలాలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెలే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా

రెంజల్/శక్కర్‌నగర్/బోధన్ రూరల్/నవీపేట, నవంబర్ 23: బోధన్ సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి అయేషా ఫాతిమా ఓటర్లను అభ్యర్థించారు. గురువారం మండలంలోని నీలా, కూనేపల్లి గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించాయి. నీలా గ్రామంలో ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల మాయలో పడవద్దని, ప్రజలకు అందుబాటులో ఉంటూ అహర్నిషలు శ్రమించే షకీల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ లలితా రాఘవేందర్, మాజీ సర్పంచ్ రఘు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాఘవాచారి, సుల్తాన్, అత్తర్, ఎండీ ఖలీద్, కూనేపల్లి గ్రామంలో సర్పంచ్ రొడ్డ విజయా లింగం ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇటీవల ఎమ్మెల్సీ కవిత సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నరేశ్‌గౌడ్, సాయాగౌడ్, గిరిగౌడ్, నవీన్ గౌడ్, సందీప్‌గౌడ్ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మెసపూరిత హామీలను నమ్మవద్దని సర్పంచ్ రొడ్డ విజయా లింగం సూచించారు.బోధన్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో కౌన్సిలర్ డేగావత్ ధూప్‌సింగ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్‌జాదవ్, ఎండీ ఉస్మాన్ ఖాన్ పాల్గొన్నారు.

బోధన్, సాలూర మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి, పార్టీ నాయకుడు బుద్దె రాజేశ్వర్, పార్టీ మండల అధ్యక్షుడు నర్సన్న, సిర్పా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట మండలంలోని పోతంగల్‌లో సర్పంచ్ తుంగిని రవీందర్‌రావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఉప సర్పంచ్ వీణా నవీన్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సౌద శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కే మా మద్దతు..

తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ

మాట్లాడుతున్న మాల సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ చెరుకు రాంచందర్

బోధన్, నవంబర్ 23: బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్‌కు తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ పూర్తి మద్దతు ప్రకటించింది. గురువారం బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్, వర్కింగ్ చైర్మన్ గుడిమల్లె వినోద్ కుమార్, కన్వీనర్ నల్లాల కనకరాజు, కో- చైర్మన్ గడ్డం సత్యనారాయణ, వైస్ చైర్మన్లు ఎస్. నాను, పి.అనిల్ మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. హైదరాబాద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగిందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే షకీల్ విజయానికి పూర్తి స్థాయిలో పనిచేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో మాల మహానాడు బోధన్ పట్టణ అధ్యక్షుడు రేకం దాస్, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారాం, యాదగిరి పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే కాంగ్రెస్ దాడులు

బోధన్, నవంబర్ 23: ఎడపల్లి మడలంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై బుధవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ బోధన్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ అన్నారు. బోధన్‌లోని ఎమ్మెల్యే నివాసంలో విలేకరుల సమావేశంలో గురువారం ఆయన బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి మాట్లాడారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్ ప్రచారాన్ని అడ్డుకునేందుకు కుట్ర పన్నాడని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా బోధన్ ఎమ్మెల్యేగా మహ్మద్ షకీల్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారాం, కౌన్సిలర్ డేగావత్ ధూప్‌సింగ్ నాయక్, జావీద్, శ్రీ చక్రేశ్వర శివమందిరం చైర్మన్ బీర్కూర్ శంకర్ (బుజ్జి), నాయకులు కేవీ సత్యం, తోకల గంగారెడ్డి, పూజారి లింగం, ప్రసాద్ కిరాణ, బోధన్ పట్టణ బీఆర్ఎస్ రైతు, యువజన విభాగం, కార్మిక విభాగాల అధ్యక్షులు నక్క లింగారెడ్డి, శంకర్ గౌడ్, ఎస్టీసెల్ బోధన్ పట్టణ అధ్యక్షుడు జాదవ్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ చూసి ఓర్వలేక దాడులు

ఎడపల్లి, నవంబర్ 23: బీఆర్ఎస్‌కు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. షకీల్‌పై దాడిని ఖండిస్తున్నామని అన్నారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజితా యాదవ్, ఎంపీపీ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేరడి శ్రీరామ్, ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి, ఎంపీటీసీ స్రవంతీ పోతన్న, బాబా, సంజీవ్, వననా నాగరాజు, నాయకుడు రవీందర్‌గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటమి భయం పట్టుకుంది..

బోధన్ రూరల్, నవంబర్ 23: కాంగ్రెస్ నాయకులకు ఓటమి భయం పట్టుకుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గిర్దవర్ గంగారెడ్డి, బుద్దె రాజేశ్వర్ అన్నారు. సాలూరాలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్ సాలూరా, బోధన్ మండలాల అధ్యక్షులు నర్సన్న, ధర్మయ్యగారి సంజీవ్‌కుమార్, సాలూర షకీల్, మానిక్ వెంకట్‌రెడ్డి, సిర్పా సుదర్శన్, డిస్కో సాయిలు, వెంకట్‌పటేల్, శివకాంత్ పటేల్, బుజ్జి ఉన్నారు.

అల్లర్లు సృష్టించేందుకు కాంగ్రెస్, బీజేపీ కుట్ర

రెంజల్, నవంబర్ 23: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి షకీల్‌కు వస్తున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేని కాంగ్రెస్, బీజేపీ నాయకులు అల్లర్లు సృష్టించేందుకు కుట్ర పన్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శేషుగారి భూమారెడ్డి మండిపడ్డారు. సాటాపూర్ గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో సర్పంచులు రమేశ్‌కుమార్, రాజు, గణేశ్ నాయక్, వికార్‌పాషా, మైనార్టీ జిల్లా నాయకులు రఫిక్, ఖదీర్‌ఖాన్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి మైనార్టీ యువకుడు

రెంజల్, నవంబర్ 23: మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన అలీపాషా గురువారం కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూమారెడ్డి తెలిపారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్ల రమేశ్‌కుమార్, పార్టీ మాజీ మండలాధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, మైనార్టీ జిల్లా నాయకుడు రఫిక్, మండల బీఆర్ఎస్ అభిమనులు ఖలీంఖాన్, హైమాద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యలో నిర్మించిన రామ మందిరంలో ప్రతిష్ఠించనున్న రాముని పాదుకలతో రాముడు నడయాడిన గోదావరి పరివాహక ప్రాంతాలను సందర్శిస్తున్నట్లు అయోధ్య భాగ్యనగర సీతారాం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు తెల్ల శ్రీనివాస్ తెలిపారు. కందకుర్తిలో రాముడి ఆలయాన్ని గురువారం దర్శించుకున్నారు. అక్టోబర్ 28న కాకినాడ పట్టణం వెదురుపాక నుంచి ప్రారంభమైన కాలినడకన సంకల్ప యాత్ర అయోధ్యకు 2024 జనవరి 15 నాటికి చేరుకుంటుందని వివరించారు. - రెంజల్, నవంబర్ 23